M/s. స్వస్తిక్ పరిశ్రమలు

వర్సెస్

మహారాష్ట్ర రాష్ట్ర విద్యుత్ మండలి

జనవరి 24, 1997

శ్రీ కె. రామస్వామి మరియు శ్రీ జి.టి. నానావతి న్యాయమూర్తులు:

భారతీయ విద్యుత్ చట్టము-1910/విద్యుత్తు (సరఫరా) చట్టము, 1948:

విభాగము 24/S-60A – విద్యుత్ సరఫరా – విద్యుత్ మండలి యొక్క అభ్యర్ధన – చెల్లించుటయందు వినియోగదారుడి నిర్లక్ష్యము.

**తీర్పు:**

విద్యుత్ మండలి దావాను నివేదించుటకు హక్కు కల్పించబడి, దానికి పరిమితి కూడా సూచింపబడిందన్న కారణము ద్వారా, దానియొక్క ఖర్చులను చెల్లించమని అడుగుటకే దానియందు నిక్షిప్తము చేయబడిన హక్కును ఎవరిచే తీసివేయబడలేదు – చెల్లించుటయందు వినియోగదారుని నిర్లక్ష్యము – మండలికి విద్యుత్తు సరఫరాను నిలిపివేయుటకు మరియు ఆపివేయుటకు అధికారము కలదు.

M/s. భారత్ బ్యారల్ మరియు డ్రమ్ తయారీ కంపెనీ v. బొంబాయి పురపాలిక సంఘము మరియు మరొకరు [AR [1978] Bombay 369 ఆమోదించబడింది.

**పౌర అప్పీలు న్యాయ పరిధి:** స్పెషల్ లీవ్ పిటిషన్ (c) No.765/1997

జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార సంస్థ, న్యూ ఢిల్లీ వారి FA No.520/1995 లో 30-08-1996 నాడు వెలువరించిన తీర్పునుండి ఈ అప్పీలు నివేదించబడింది.

పిటిషనర్ల తరపున: శ్రీ శంకర్ దివాటే, నరేశ్ కౌశిక్ మరియు శ్రీమతి లలితా కౌశిక్

ప్రతివాదుల తరపున: శ్రీ A.S. భస్మే

న్యాయస్థానముచే ఈ క్రింది ఉత్తరువు ప్రకటించబడింది. జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార సంస్థచే అప్పీల్ నెం.520/1995 నందు 30-08-1996 నాడు వెలువరించిన తీర్పుపై చర్చించుటకై ఈ అప్పీల్ నివేదించబడింది.

ప్రతివాది విద్యుత్ మండలి తేదీ 5-2-1993 నాడు ఒక అనుబంధ విద్యుత్ బిల్లును రూ.3,17,659-00 చెల్లించమని కోరుతూ జారీ చేసిందని అంగీకరించబడినది వాస్తవం. దరఖాస్తుదారుడు తనయొక్క 16-2-1993 నాటి లేఖ ద్వారా అభ్యంతరాలు తెలిపినాడు. అయినప్పటికీ, అట్టి మొత్తము చెల్లించుటకై ఒక లేఖ వ్రాయబడింది, దరఖాస్తుదారుడు నిరసనల మధ్య ఆ మొత్తాన్ని చెల్లించి రాష్ట్ర వినియోగదారులచే వివాదాల పరిష్కార సంస్థ యందు ఫిర్యాదు దాఖలు చేసినాడు. సంస్థ 24-5-1995 నాడు ఆ ఫిర్యాదును అనుమతిస్తూ, దానియొక్క తీర్పునందు అట్టి దావా మూడు సంవత్సరముల పరిమితిని దాటిందని పేర్కొన్నది. జాతీయ సంస్థ, బొంబాయి ఉన్నత న్యాయస్థానము M/s. భారత్ బ్యారల్ మరియు డ్రమ్ తయారీ కంపెనీ vs. బృహత్ బొంబాయి పురపాలక సంఘము నందు (AIR 1978 Bombay 1948) వెలివరించిన తీర్పునందు ఆధారపడి అనుబంధ బిల్లుల ద్వారా చార్జీలను చెల్లించమని అడుగుటకు పరిమితి లేదని పేర్కొన్నది. భారతీయ విద్యుత్ చట్టము, 1910, విభాగము 24 ప్రకారము, మండలికి అట్లు ఆ డబ్బు చెల్లించమని అడుగుటకు హక్కు నిస్తుందనియు, దానికొరకు అనుబంధ బిల్లును జారీ చేయవచ్చుననియు, ఒక వేల వినియోగదారుడు అట్లు వినియోగపు ఖర్చును చెల్లించనట్లయితే సరఫరాను నిలిపివేయవచ్చునని పేర్కొన్నది. దరఖాస్తుదారు యొక్క న్యాయవాది విద్యుత్ (సరఫరా), 1948 చట్టము యొక్క విభాగము 60-A, ప్రకారము మండలి ఏర్పాటు జరిగిన నాటినుండి, తనయొక్క అప్పులను రాబట్టుకొనుటకు మూడు సంవత్సరముల పరిమితిని విధుస్తున్నదని వాదించినారు. కాబట్టి, మూడు సంవత్సరముల పరిమితి అన్న విషయము మనము గమనించవలసివుంది. మండలి సరఫరా చట్టమునందలి 60A విభాగానికి వ్యతిరేకముగా, విద్యుత్ చట్టము, 1910 యొక్క విభాగము 24 ప్రకారము చర్యలను వినియోగించుటకు అనుమతి లేదు. మాకు ఈ వాదనయందు ఎట్టి పరాక్రమము (బలము) కనిపించుటలేదు.

మండలి యొక్క ఏర్పాటు జరిగిన నాటినుండి, విద్యుత్ వినియోగ ఖర్చుల యొక్క మొత్తాలను వసూలు చేయుటకు హక్కును మండలికి అధీకృతము చేయుటకు మధ్యగల కాలాన్ని సడలించుటకు విద్యుత్ (సరఫరా) చట్టము, 1948 చట్టమునందలి విభాగము 60-A, ఊహించింది. అట్టి సందర్భములో క్లాజులు (i) మరియు (ii) ఈ విధంగా అమలుపరుచబడుతాయి.

(i) విద్యుత్ సరఫరా చట్టము, 1966 (8/1966) అమలులోనికి రాకముందు మరియు అమలులోనికి వచ్చిన మూడు సంవత్సరముల లోపల

(ii) అది అమలులోనికి వచ్చాక, మండలి ఏర్పడినట్లయితే, అప్పటినుండి మూడు సంవత్సరములలోపు

భారతీయ విద్యుత్ చట్టము నందలి విభాగము 24 వినియోగదారుల నుండి ఛార్జీలు చెల్లించమని అడుగుటకు మరియు వారి వద్దనుండి విద్యుత్తు సరఫరా చేసినందుకు గల మొత్తములను, వసూలు చేసుకొనుటకు స్పష్టమైన అధికారాలను ధారాదత్తము చేసినప్పటికీ కూడా, వినియోగదారుల పైన వాజ్యమును దాఖలు చేసి అట్టి బకాయలు రాబట్టుకొనుటకు వీలు కల్పిస్తున్నది; ఇందుకు ఈ క్రింది నిబంధనలు వర్తిస్తాయి.

‘ఏ వ్యక్తి అయినా విద్యుత్ సరఫరాకు చెందిన అధీకృతుడైన వ్యక్తికి, విద్యుత్ ఛార్జీలు తప్ప, విద్యుత్ ఛార్జీలు చల్లించడానికి నిర్లక్ష్యము చేస్తే, అట్టి అధీకృత వ్యక్తి, ఏడు రోజుల తాఖీదు ఇచ్చిన అనంతరము, దావా వేసి ఆ మొత్తాన్ని పొందగలిగిన తన హక్కుకు భంగము వాటిల్లకుండా, విద్యుత్ సరఫరాను నిలిపివేయవచ్చును. ఆ ప్రయోజనము కొరకు అధీకృతుడైన ఆసామి విద్యుత్ సరఫరా చేసే యంత్రాలను తెంచివేయవచ్చు, దీనిద్వారా విద్యుత్ సరఫరాను నిలిపివేయవచ్చును. ఇందుకు సంబంధించిన అంటే విద్యుత్ ను నిలుపుదలచేసినందుకు తనకు కలిగిన ఖర్చులను చెల్లించువరకు కూడా ఈ విద్యుత్ నిలిపివేతను కొనసాగించవచ్చు.

ఈ విధంగా విద్యుత్ చార్జీలను రాబట్టుకొనుట ఒక హక్కు అయితే, విద్యుత్ సరఫరాను, వినియోగదారుడు ఛార్జీలు చెల్లించుటలో నిర్లక్ష్యము వహించినందుకు, విద్యుత్ ను నిలిపివేయుట అనేది మరి ఒక భాగము అనేది స్పష్టమవుతున్నది. ఈ విధంగా దావా వాజ్యము దాఖలు చేయాలి లేదా అన్నది విద్యుత్ మండలి యొక్క ఐచ్ఛికము మాత్రమే. కాబట్టి, మండలికి దావా వాజ్యము జరిపించుటకు ఇవ్వబడిన హక్కు, తనకు రావలసిన చార్జీలను రాబట్టుకొనుటకు, మరియు దానికి ఒక పరిమిత కాలాన్ని విధించడము, మండలి యందు దాఖలు చేయబడిన అధికారము ఎప్పుడైతే వినియోగదారుడు విద్యుత్ వినియోగ చార్జీలను చెల్లించుటకు నిర్లక్ష్యము చేస్తాడో, అప్పుడు విద్యుత్తును నిలిపివేయగలిగిన శక్తిని, చట్టమునందలి 24వ విభాగము తీసివేయలేదు. ఈ నిర్ణయాధికారము ఇద్దరి మధ్య పరస్పర అంగీకారము మాత్రమే. ఎప్పుడైతే మండలి విద్యుత్తు సరఫరా చేస్తుందో, వినియోగదారుడు

తాను వినియోగించిన విద్యుత్ మొత్తానికి, తగిన రుసుము చెల్లించుటకు బాధ్యుడై ఉన్నాడు. విద్యుత్ మండలి, విద్యుత్ ను సరఫరా చేసినప్పటికీ, ఎప్పుడైతే వినియోగదారుడు అనుబంధ బిల్లు ప్రకారము ఛార్జీలు చెల్లించుటకు నిర్లక్ష్యము చేసినాడో, అట్టి మొత్తాన్ని రాబట్టుకొనుటకు, దావా వేసే మార్గాన్ని అనుసరించకుండా, విద్యుత్తు సరఫరా నిలిపివేసే హక్కును మండలి కలిగివున్నది. అందువలన, బొంబాయి ఉన్నత న్యాయస్థానము యొక్క తీర్పు అనుసరిస్తూ, రాష్ట్ర సంస్థ యొక్క తీర్పును కొట్టివేస్తూ, జాతీయ సంస్థ వెలువరించిన తీర్పు సరియైనదే. మరియు మొదటి బిల్లు చేయుటయందు జరిగిన తప్పిదానికి, ఈ, అనుబంధ బిల్లు ద్వారా సరిచేయుటయందు, ఎలాంటి సేవ లోపము కూడా లేదు. మండలి యొక్క ఆధీన సిబ్బంది, దొంగతనాన్ని సరియైన విధంగా నమోదు చేయుటలో, ఏదైనా కుట్ర జరిగివుండవచ్చును, ఆ విధంగా వినియోగదారులకు మేలు జరిగి ఉండవచ్చును. అది వినియోగదారుల చట్ట ప్రకారము సేవ లోపము అయివుండవచ్చు. మాకు ఇందు జోక్యము కలిగించుకొనుటకు ఏ అన్యాయము కనిపించుట లేదు. ఈ ప్రత్యేక అనుమతి దరఖాస్తు కొట్టివేయబడింది.

దరఖాస్తు కొట్టివేయబడింది.